గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి పరీక్ష

మెదక్ మున్సిపాలిటీ, జూలై 12: జిల్లా కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో 6, 7, 8వ తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 22న 11 గంటలకు అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు హెచ్ఎం పర్వత వర్ధిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 17 సీట్లు, 7లో 4 సీట్లు, 8లో 6 సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి గల బాలికలు ఈనెల 20వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో బోనఫైడ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో జత చేసి అందజేయాలన్నారు. అర్హత పరీక్ష మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి సీట్లు కేటాయించబడుతాయన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, జూలై 12: జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, తదితర పనుల నిమిత్తం పట్టణంతో పాటు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ ప్రాంతాలు, ఔరంగాబాద్, ఆవుసులపల్లి గ్రామాల్లో శనివారం ఉద యం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, పట్టణ ఏఈ జావేద్ ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

23న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

మెదక్ మున్సిపాలిటీ, జూలై 12: ఈనెల 23న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టీఎస్‌కేసీలు సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హుస్సేన్ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. వివరాలకు 7893822745, 99511011545, 9490065269 నంబర్లలో సంప్రదించాలన్నారు.

బైక్ ఢీ కొని వ్యక్తి మృతి

మైసయ్య (ఫైల్)

శివ్వంపేట, జూలై 12: బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోమారం గ్రామానికి చెందిన బేగరి మైసయ్య (75) అదే గ్రామంలోని ఓ రైస్‌మిల్లులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో రోడ్డువైపు పని నిమిత్తం వచ్చాడు. అదే సమయంలో సికింద్లాపూర్ వైపు నుంచి చిన్నగొట్టిముక్ల వైపు వస్తున్న గుమ్మడి స్వామి బైక్‌తో బలంగా ఢీకొట్టాడు. దీంతో మైసయ్య అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెంటనే కుటుంబీకులు నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడ నుంచి సూరారం మల్లారెడ్డి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుమారుడు బేగరి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేపు పోచమ్మ బోనాలు

రామాయంపేట, జూలై 12: డి.ధర్మారంలో రేపు తారీఖున గ్రామంలోని పోచమ్మ బోనాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు బోనాలతో ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, ASIYA BEGUM D/o. SHAMSHUDDIN MD W/o. MD KALEEMUDDIN, R/o. 5-8-138/12/3, Shanthi Nagar, Sangareddy Town & Mandal, Sangareddy Dist, hereby inform that asper my SSC my name is appearing as ASIA BEGUM D/o. SHAMSHUDDIN MD, and as per Aadhar & PAN my name is appearing as ASIYA BEGUM, and my correct name is ASIYA BEGUM

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124

PLOT FOR SALE

★గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. వివరాలకు సంప్ర: 8143366630 / 9989554915.
NT-325881

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536-All

CHANGE OF NAME

★I, YANTARI SUMASRI, D/o. Yantari Narsimha Reddy, R/o. 6-213/6, Toopran, Medak, Telangana-502 334, have Changed My Name to YANTARI SUMASRI REDDY for all future purposes.
NT-328384

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హామీలు అటకెక్కించిన కాంగ్రెస్

- ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు
- జర్నలిస్టులపై లాఠీచార్జి చేయడం సరికాదు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

గడ్డం రాకేశ్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

నర్సాపూర్, జూలై 12: నెల రోజుల నుంచి నిరుద్యోగులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు మర్చిపోయిందన్నారు. వారి డిమాండ్స్‌ను పట్టించుకోకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. గతంలో ధర్నాలు చేసేవారిని పిలిపించుకుని సమస్యలు పరిష్కరించే సాంప్రదాయం ఉండేదని, నేడు కనపడడం లేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు, నిరుద్యోగుల ధర్నాను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై లాఠీచార్జి చేసి ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పత్రిక స్వేచ్ఛను కూడా కాలరాస్తున్నదన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. నర్సాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మమత దవాఖాన నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. శివంపేట్ మండలం గోమారం బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గడ్డం రాకేశ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాకేశ్‌రెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జడ్పీటీసీ బాబ్యానాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు సత్యంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్, మమత పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలి

- మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు పోవాలి
- ఇలాంటివి పునరావృతం కావద్దని హెచ్చరికలు
- మండల ప్రత్యేకాధికారులు గురుకులాలు తనిఖీలు చేయాలి
- కలెక్టర్ రాహుల్‌రాజ్

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, జూలై 12(నమస్తే తెలంగాణ): మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలుచేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళాశక్తి అమలుపై ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సంఘ సభ్యులతో కలిసి అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు రూ.కోటి రుణాలు అందజేసి, ఎస్‌హెచ్‌జీ మహిళలకు రూ.ఐదు లక్షల బీమాసౌకర్యం కల్పిస్తామన్నారు. సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి, సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో బలోపేతం చేయడం పథకం ప్రధాన ఉద్దేశాలన్నారు. జిల్లాలో 2024-25 సంవత్సరానికి 11 వేల 618 మంది మహిళా సంఘాలకు రూ.106.93 కోట్ల విలువ గల కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మినెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడిగేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, డెయిరీలు, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించి, చేపట్టి ండగా నిలబడాలని, పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగా గుర్తించాలని ఆదేశించారు. సమావేశంలో మెప్మా పీడీ ఇందిర, అడిషనల్ డీఆర్‌డీవో సరస్వతి డీఈవో రాధాకిషన్, మత్స్యశాఖ అధికారి నరసింహరావు, జిల్లా పరిశ్రమల శాఖాధికారి కృష్ణమూర్తి, పశుసంవర్ధక అధికారి విజయ శేఖర్‌రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత, పాల్గొన్నారు.

సెలవులకు గురుకుల ప్రిన్సిపాల్

రామాయంపేట, జూలై 12: రామాయంపేట గురుకులంలో అసౌకర్యాలపై కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల క్రితం గురుకులంలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేయడంతో ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి గురుకుల ప్రిన్సిపాల్ సరళాదేవిని సెలవులపై పంపించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.పద్మకు ప్రిన్సిపాల్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ప్రిన్సిపాల్, 9వతరగతి బీ సెక్షన్ ఉపాధ్యాయురాళ్లకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఎలుకల దాడిలో గాయపడ్డ విద్యార్థులకు ప్రభుత్వ దవాఖానలో చికిత్సలు చేయించాలని తెలిపారు. చెట్ల కొమ్మలు, గుమ్మాలకు ఉన్న రంధాలను మూసివేయించాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కావద్దని ఉపాధ్యాయురాళ్లను హెచ్చరించారు. మండలాల ప్రత్యేక అధికారులు గురుకుల పాఠశాలల్లో తనిఖీలు చేయాలని ఆదేశించారు.

మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలి

రామాయంపేట కాట్రియాలలో మొక్కలు నాటుతున్న ఏపీఎం శంకర్

చిలిపిచెడ్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

కౌడిపల్లి, జూలై 12: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండలంలోని వెల్మకన్న, కూకుట్లపల్లి, బుజిరంపేట, పీర్యతండా, మనంతాయిపల్లితండా, రాయిలాపూర్ గ్రామాల్లో మొక్కలు నాటారు. ఏపీవో పుణ్యాదాస్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్‌కుమార్ గుప్తా, వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ తదితరులుఉన్నారు.

కాట్రియాల అటవీ ప్రాంతంలో..

రామాయంపేట, జూలై 12: మండలంలోని కాట్రియాల అటవీ ప్రాంతంలో ఉపాధిహామీ సిబ్బందితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు శుక్రవారం చేపట్టారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

చిలిపిచెడ్, జూలై12: చండూర్‌లో మొక్క నాటుతున్న మండల ప్రత్యేక అధికారి మాన్యనాయక్, ఎంపీడీవో ఆనంద్, ఏపీవో శ్యామ్ కుమార్, అధికారులు

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు

కౌడిపల్లి, జూలై 12: ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఆంజనేయులు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని వెల్మకన్న గ్రామ శిరువాలో ఉన్న దేవునికుంట పరిసర ప్రాంతంలో ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన బొడ్ల సురేశ్ అనుమతులు లేకుండా జేసీబీతో చదును చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అనంతరం చదును చేస్తున్న జేసీబీని గ్రామంలోని ముదిరాజ్ సంఘం భవనం వద్దకు తెచ్చి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. వారు జేసీబీని పోలీసులకు అప్పగించారు. తహసీల్దార్ వివరణ కోరగా అనుమతులు లేకుండా చదును చేస్తున్న జేసీబీని అదుపులోకి తీసుకున్నామన్నారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

రామాలయ విమాన గోపురానికి పూజలు

పెద్దశంకరంపేట, జూలై 12: రామ మందిర పునర్నిర్మాణంలో భాగంగా రామాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు దంపతులు, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి విమాన గోపురాన్ని ప్రతిష్ఠించారు.కార్యక్రమంలో సభ్యులు మురళిపంతులు, సుభాశ్ గౌడ్, అన్నారం సత్యనారాయణ, యశ్వంత్, ఆర్ఎన్ సంతోష్, రాగం సిద్ధు, రాగం శ్రీనివాస్ తదితరులున్నారు.

లంపీస్కిన్ నివారణకు టీకాలు తప్పనిసరి

కౌడిపల్లి, జూలై 12: తెల్లజాతి పశువులకు లంపీస్కిన్ నివారణ టీకాలు తప్పనిసరి అని కౌడిపల్లి పశువైద్యాధికారి రాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని కుషన్‌గడ్డ తండాలో లంపీస్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇప్పటివరకు మండలంలో ఎక్కడా ఈ వ్యాధి లక్షణాలు కనపడలేదన్నారు. ముందు జాగ్రత్తగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. జేఈవో కృష్ణకుమార్, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సుజాత, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మత్తుపదార్థాలపై పోలీసుల కళాజాత

రామాయంపేట, జూలై 12: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో పోలీసులు గురువారం రాత్రి కళాజాత నిర్వహించారు. మత్తుకు బానిస కావద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ వెంకట రాజాగౌడ్, రామాయంపేట ఎస్సై రంజిత్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

రామాయంపేట, జూలై 12: మండలంలోని కాట్రియాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వెంకటప్వామి, నరేశ్, జ్ఞానానందను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం గాలయ్య, ఉపాధ్యాయులు గణేశ్, శ్రీనివాస్, ఉమామహేశ్వర్‌గౌడ్ శంకర్, శ్యాంసుందర్, మహేందర్, గోపి, సలావుద్దీన్ ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, జూలై 12: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్, కౌన్సిలర్లు వేదవతి, విశ్వం, సులోచన, వనజ, దొంతి లక్ష్మి, గాయత్రి, సమియొద్దీన్‌తో కలిసి పర్యటించారు. సీజనల్ వ్యాధుల నివారణకు పాటించాల్సిన జాగ్రతలు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్ పాల్గొన్నారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్, జూలై 12: తూప్రాన్‌లోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు డెంగీ, మలేరియా, డయేరియా, చికెన్‌గున్యా తదితర వ్యాధులపై మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయీజుద్దీన్ అవగాహన కల్పించారు.

కాట్రియాలలో వైద్య ఆరోగ్య శిబిరం

రామాయంపేట, జూలై 12: మండలంలోని కాట్రియాల గ్రామంలో రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేసింది. శిబిరంలో మూత్ర, బీపీ, షుగర్, హెచ్ఐవీ పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు.

చిలిపిచెడ్‌లో

చిలిపిచెడ్, జూలై 12: వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ కార్యదర్శి నాగరాజు తెలిపారు. మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి గ్రామ కార్యదర్శి పారిశుధ్య పనులు పరిశీలించారు. చెత్తను చెత్త కుండిలో వేసి, బ్లీచింగ్ పౌండర్ చల్లారు. మురుగు కాల్వలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

గురుకుల సమస్యలు పరిష్కరించాలి

రామాయంపేట, జూలై 12: రామాయంపేట గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఎలుకలు కరిచి గాయాలయ్యాయని, నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల శశిధర్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రాష్ట్ర గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకులాలను ప్రభుత్వం పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

సీఐని అరెస్ట్ చేయాలి: డీబీఎఫ్

మాట్లాడుతున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

మెదక్, జూలై 12 (నమస్తే తెలంగాణ): దళిత ఎస్సై శ్రీరాములు శ్రీను ఆత్మహత్యకు కారకుడైన అశ్వారావుపేట సీఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దళిత ఎస్సై శ్రీను ఆత్మహత్యకు కారకుడైన సీఐ, కానిస్టేబుళ్లు, జర్నలిస్టును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత బహుజన ఫ్రంట్, మాల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్, మాల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు బాల్‌రాజు, మురళి, వివిధ సంఘాల నాయకులు స్వామి, ఎల్లం, నాగమణి, చంద్రం, యాకుబ్ పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చిలిపిచెడ్, జూలై 12: గర్భిణులు, బాలింతలు, చిన్నారులపై అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు నర్సాపూర్ సీడీపీవో హేమభార్గవి తెలిపారు. శుక్రవారం మండలంలోని చండూర్ అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ చేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు శశికళ, యాదమ్మ ఉన్నారు.

చండూర్‌లో అంగన్‌వాడీ పిల్లలను పరిశీలిస్తున్న నర్సాపూర్ సీడీపీవో హేమభార్గవి

గంగారంలో క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు

గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం బోర్డు

చిలిపిచెడ్, జూలై 12: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన విషయం విధితమే. మండలంలోని గంగారం గ్రామ క్రీడా ప్రాంగణం పేరున్న బోర్డు మాయమైన విషయంపై శుక్రవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో కథనం వచ్చింది. దీనిపై ఎంపీడీవో ఆనంద్, నర్సాపూర్ డివిజన్ డీఎల్‌పీవో యాదయ్య స్పందించి, గ్రామ కార్యదర్శి అశోక్‌కు క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంటనే గ్రామ కార్యదర్శి రెండు గంటల్లో క్రీడా ప్రాంగణ బోర్డు ఏర్పాటు చేశారు.

ప్రతి ఎకరాకూ రైతు భరోసా ఇవ్వాలి


పిల్లుట్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

శివ్వంపేట, జూలై 12: ప్రతి ఎకరాకు రైతుభరోసా ఇవ్వాలని పిల్లుట్ల గ్రామ రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. శుక్రవారం పిల్లుట్ల గ్రామంలో రైతులు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాపై కాలయాపన చేస్తూ కమిటీలు వేస్తూ, తీర్మానాలు చేస్తూ ఇప్పటివరకు ఇవ్వకపోవడంపై ప్రశ్నించారు. గత ప్రభుత్వం గుంట భూమి ఉన్నా ప్రతి రైతుకూ రైతుబంధు ఇచ్చిందన్నారు. పండించిన సన్నరకం ధాన్యంతో పాటు దొడ్డురకం ధాన్యానికి కూడా ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు నర్సింహారెడ్డి, దామోదరరెడ్డి, రాఘవరెడ్డి, రాంరెడ్డి, ఆంజనేయులుగౌడ్, మోహన్‌రెడ్డి, పిల్లి కృష్ణ, కమ్మరి సురేశ్, పిల్లి శివకుమార్, పెద్దపులి గణేశ్, దినేశ్‌రెడ్డి, వాయిడ్, సంద్ర లక్ష్మయ్య, తలారి నర్సింలు ఉన్నారు.

మట్టి పార్థివ లింగాల తయారీ


మట్టి పార్థివ లింగాలతో గ్రామ మహిళ భక్తులు

నిజాంపేట, జూలై 12: నిజాంపేటలోని హనుమాన్ ఆలయంలో వారం రోజుల నుంచి మహిళా భక్తులు మట్టితో పార్థివ లింగాలు తయారు చేస్తున్నారు. కాశీలో పునఃరంకితం చేసేందుకు 6,500 మట్టి పార్థివ లింగాలు తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లహరి, అరుణ, మంగమ్మ తదితరులు ఉన్నారు.

నేషనల్ స్కాలర్‌షిప్‌కు చేగుంట విద్యార్థులు ఎంపిక

అధ్యాపకులతో ఎంపికైన 22 మంది చేగుంట ఆదర్శ పాఠశాల విద్యార్థులు

చేగుంట, జూలై 12: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు చేగుంట ఆదర్శ పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ భూపాల్‌రెడ్డి, నేషనల్ స్కాలర్‌షిప్ ఇన్‌చార్చి పల్లి పూర్ణయ్య శుక్రవారం తెలిపారు. 2023-24 సంవత్సరానికి జాతీయస్థాయి నేషనల్ మీన్స్ కం మెరిట్(ఎన్ఎంఎంఎస్) స్కాలర్‌షిప్ అర్హత పరీక్షలు నిర్వహించారు. మెదక్ జిల్లాలో 61మంది ఎంపిక కాగా, చేగుంట ఆదర్శపాఠశాల నుంచి 22 మంది ఎంపికైనట్లు, వీరికి ప్రతి నెలా రూ.వెయ్యి చొప్పున ఏడాదికి రూ.12 వేలు నాలుగేండ్లు స్కాలర్‌షిప్ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, పూర్ణయ్య, అధ్యాపకులు గౌస్, సుదీష్నా, లక్ష్మీప్రసన్న, సువర్ణ, రమేశ్, అనిత, దీప్తి, వినోద, వెంకటేశ్, రఘుమోహన్, మధు తదితరులున్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది, మహిళలు

రామాయంపేట, జూలై 12: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరు చేసినా చట్టం చూస్తూ ఊరుకోదని, కఠిన శిక్షలు విధిస్తుందని మిషన్ శక్తి కో ఆర్డినేటర్ సంతోషి, డాక్టర్ హరిప్రియ తెలిపారు. శుక్రవారం బేటీ పడావో బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా డి.ధర్మారం పీహెచ్‌సీ నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా 181, 1098, 100, 1930లకు కాల్ చేయాలన్నారు.

చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సాయం

సాయం అందజేస్తున్న తోటి మ